తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, సెప్టెంబర్ 21, 2025 | సంపుటి-1 సంచిక-280 పేజీలు- 14
The Largest Readers Local Digital Daily

# పూల పండుగొచ్చె



## నేటి నుంచి బతుకమ్మ సంబురాలు

## తొమ్మిది రోజులు, తొమ్మిది రూపాల్లో బతుకమ్మ


- ఆడపడుచులకు ఇష్టమైన పండుగ
- ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- పల్లెల్లో విద్యుత్ దీపాలు..
- చెరువు కట్టల వద్ద ముస్తాబు
- బతుకమ్మ పువ్వుల్లో ఔషధ గుణాలు

తెలంగాణ ఆడబిడ్డల అతి పెద్ద వేడుక బతుకుమ్మకు వేళ అయ్యింది. ఆదివారం ఎంగిలి పువ్వుతో తొమ్మిది రోజుల పూల సంబురం ప్రారంభం కానున్నది. ఇక రోజూ ఊరూవాడ ఉయ్యాల పాటలు హోరెత్తనున్నాయి. తీరొక్క పూలను తెచ్చి, పేర్చి ఆడబిడ్డలు సంతోషంగా బతుకమ్మ ఆడనున్నారు. ఈ 9 రోజులు భక్తిశ్రద్ధలతో 9 రకాలుగా బతుకమ్మలను పేర్చి నైవేద్యాలను సమర్పిస్తారు.

2


# పంచాయతీ పన్నుకు ఎగనామం !?

## సోలార్ ప్లాంట్ల నిర్వాకం



- 8 ఏళ్ళుగా పన్నుకు ఎగనామం
- సహకరిస్తున్న అధికారగణం
- నోటీసులు ఇచ్చినా స్పందించని నిర్వాహకులు
- కార్యదర్శులను ప్లాంట్లలోకి రానివ్వని వైనం
- రికార్డుల్లోకి ఎక్కని చెల్లింపులు
- కట్టిన పన్నులు మింగుతున్న ఘనులు

3



గ్రామాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే సదరు గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్ శాఖకు కరెంట్‌ను విక్రయించి సొమ్ము చేసుకునే నిర్వాహకులు గ్రామ పంచాయతీకి మాత్రం పన్ను చెల్లించకుండా దర్జాగా వ్యవహరిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏనిమిది సంవత్సరాలుగా పంచాయతీ పన్ను కట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కరెంట్ బిల్లు కట్టకపోతే విద్యుత్ శాఖ అధికారులు ఇండ్లకు, ప్రయివేట్ కంపనీలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సైతం కరెంట్ సరాఫరా నిలిపి వేస్తుంటారు. సూర్యరశ్మితో సోలార్ ప్లాంట్లు నడిపిస్తూ గ్రామ పంచాయతీలకు పన్ను కట్టక పోయినా ఫర్వాలేదు అనుకున్నారో లేక తమను ఎవరు అడిగేది అనుకున్నారో తెలియదు గానీ గ్రామ పంచాయతీ పన్నుకు ఎగనామం పెడతున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ల నిర్వాకం వెలుగులోకి వచ్చింది.

(టేక్మాల్-సిరిన్యూస్ )



## ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలి

- వానాకాలం ధాన్య కొనుగోలు జిల్లా లక్ష్యం 4. 23 లక్షల మెట్రిక్ టన్నులు
- 503 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

5

## భూ సేకరణ వేగవంతం చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- కలెక్టర్లతో వీసీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

5

## మంజీరా బ్యారేజ్‌ను పర్యాటక కేంద్రంగా మారుస్తాం

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

2

సిరి ఎఫెక్ట్

# వేటు పడింది




## దౌల్తాబాద్ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ తొలగింపు

### సిరి కథనాలకు కదిలిన యంత్రాంగం

- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ కార్యాలయం
- అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి
- పూర్తిస్థాయి నివేదికతోనే చర్యలు

4

హత్నూర, (సిరిన్యూస్): అవినీతి అక్రమాలకు పాల్పడిన ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌పై జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ బాలమణి పన్నుల చెల్లింపుతో పాటు పలు విషయాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో సిరి దినపత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో డీఎల్‌పీవో అనిత బహిరంగ విచారణ చేపట్టారు. ఎట్టకేలకు ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ బాలమణిపై చర్యలు తీసుకుంటూ విధుల నుండి తొలగిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు.

# పూల పండుగొచ్చె

- నేటి నుంచి బతుకమ్మ సంబురాలు
- తెలంగాణ సంస్కృతికి ప్రతీక
- తొమ్మిది రోజులు, తొమ్మిది రూపాల్లో బతుకమ్మ
- ఆడపడుచులకు ఇష్టమైన పండుగ
- ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- పల్లెల్లో విద్యుత్ దీపాలు.. చెరువు కట్టల వద్ద ముస్తాబు
- బతుకమ్మ పువ్వుల్లో ఔషధ గుణాలు

నేడు ఎంగిలి పూల బతుకమ్మ

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..
బంగారు బతుకమ్మ ఉయ్యాలో..
ఒక్కేసి పువ్వేసి చందమామ..
ఒక్క జామాయె చందమామ..
రామ.. రామ.. ఉయ్యాలో..
రామనే శ్రీరామ ఉయ్యాలో..



తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక. ఇది ఆడపడుచుల పండుగ, సాయంత్రం అయ్యేసరికి, పట్టు చీరలు, మెడలో నగలతో ముస్తాబై పూలతో పేర్చిన బతుకమ్మను ప్రధాన కూడళ్లలో విశాలమైన ప్రదేశం లో పెట్టి సద్దుల బతుకమ్మ వరకు సాయంత్రం వేళ గాజుల గలగల వాయిద్యాలుగా మలచి, పల్లవికి శృతి కలుపుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. కలవారి కోడ లు ఉయ్యాలో.. కలికి కామాక్షి ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ ఆడు తూ పాటలు లయబద్ధంగా పాడుతూ ఉంటారు. పూలతో పూజించే దేవత అమ్మ.. పూలనే దేవతగా పూజిస్తే బతుకమ్మ..బతుకమ్మ బతుకును కొలిచే పండుగ. బతుకునిచ్చే తల్లిని శక్తిరూపంగా భావిస్తూ, లక్ష్మీ, గౌరీదేవీలను ఆటపాటల ద్వారా పూజిస్తూ, రకరకాల వంటలు నైవేద్యంగా సమర్పిస్తూ, మనకున్నంతలో కొత్తబట్టలు, నగలు ధరిస్తూ ఆడబిడ్డలను పండుగకు ఆహ్వానిస్తూ జరుపుకొనే గొప్ప వేడుక బతుకమ్మ. మనకే ప్రత్యేకం ఈ పండుగ. పూల జాతరకు పల్లె, పట్టణాలు ముస్తాబయ్యాయి. పెత్రమాస రోజు నుంచి తొమ్మిది రోజుల వరకు బతుకమ్మను పేర్చి ఆడుతారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు నీటి వనరుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ దీపాలు, బారికేడ్లు, తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ ఏడాది చెరువుల నిండా నీళ్లు ఉన్నందున జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. కాగా, ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ చీరెల పంపిణీ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతున్నది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో భాగ స్వాములవుతున్నారు.

- సంగారెడ్డి, సిరి న్యూస్

## బతుకమ్మ రూపం ఇలా..

వెదురు ఈనెలతో చేసిన సిబ్బినిలోగానీ.. ప్లేట్లు లేదా తంబాలంలో గానీ, బతుకమ్మను పేరుస్తారు. కింద గుమ్మడి లేదా బీర ఆకులను పరిచిన అనంతరం తంగేడు పూలను పేరుస్తారు. అనంతరం గును గు, గడ్డి, చామంతి తదితర తీరొక్క పూలతో శంకు ఆకారంలో పేరుస్తుంటారు. ఇలా పేర్చిన బతుకమ్మను పూజగది ముందు ఉంచుతా రు. సాయంత్రం వేళలో గ్రామచావిడీలు, గల్లీల వద్ద పెట్టి మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతుంటారు. ఇలా ఆడిన తర్వాత బతుకమ్మను తీసుకుని చెరువు గట్టు వద్దకు పాటలు పాడుతూ వెళ్లి, మళ్లీ చెరువు గట్టు దగ్గర ఆడుతుంటారు. ఆడిన అనంతరం నిమజ్జనం చేస్తారు.





ఎంగిలి పూలరోజు, సద్దుల బతుకమ్మ రోజు తయారు చేసిన గౌరమ్మను ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. సద్దుల బతుకమ్మ పండుగ రోజున బతుకమ్మ ఆడే ప్రధాన కూడలి వద్ద వెంపల్లి చెట్టు కొమ్మను నాటి పసుపు, కుంకుమలు చల్లుతారు. బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూలు అంటారు. పెత్తరమాస రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ రోజుల్లో రోజొక్క తీరు ఫలహారాలను తీసుకెళ్లి బతుకమ్మ చెరువులో నిమజ్జనం చేసిన అనంతరం ఫలహారాలను స్వీకరిస్తారు.

### తొమ్మిది రూపాల్లో బతుకమ్మ

బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాలతో కొలుచుకోవడం తెలంగాణ ప్రజల ఆనవాయితీ.

### 1. ఎంగిలిపూల బతుకమ్మ

బతుకమ్మ నవరాత్రుల్లో మొదటి రోజున ఎంగిలి పూల బతుకమ్మ అంటారు. బతుకమ్మను పేర్చడానికి వాడే పూలు ఒకరోజు ముందే తెంపుకొచ్చి అవి వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు బతుకమ్మగా పేరుస్తారు. మొదటి రోజును ఎంగిలిపూల బతుకమ్మ అంటారు.

### 2. అటుకుల బతుకమ్మ

రెండో రోజు ఉదయాన్నే అడవికి వెళ్లి తంగేడు, గునుగు, బంతి, చామంతి, అడవి గడ్డిపూలు తీసుకు వస్తారు. ఈ పూలను రెండు ఎత్తులతో గౌరమ్మను పేర్చి ఆడవారందరు కలిసి ఆడుకొని సాయంత్రం చెరువులో వేస్తారు. అటుకులు వాయినంగా పెడుతారు.

### 3. ముద్దపప్పు బతుకమ్మ

మూడోరోజు బతుకమ్మను మూడంతరాల్లో చామంతి, మందారం తదితర పూలతో బతుకమ్మను అలంకరిస్తారు. వాయినంగా సత్తుపిండి, పెసర్లు, చక్కెర, బెల్లం కలిపి పెడతారు.

### 4. నాన బియ్యం బతుకమ్మ

నాలుగో రోజు నానబియ్యంగా పలహారం పెడుతారు. ఈ రోజు తంగేడు, గునుగు పూలతో నాలుగు అంతరాల బతుకమ్మను పేర్చుతారు. నానబోసిన బియ్యాన్ని బెల్లంతో కానీ, చక్కెరతో కానీ కలిపి ముద్దలు చేసి పెడుతారు.

### 5. అట్ల బతుకమ్మ

ఐదో రోజు తంగేడు, గునుగు, చామంతి తదితర పూలతో ఐదంతరాలుగా బతుకమ్మను పేర్చుతారు. వాయినంగా పిండితో చేసిన అట్లను పెడుతారు.

### 6. అలిగిన బతుకమ్మ

ఆదో రోజు ఎలాంటి పూలతో బతుకమ్మను పేర్వరు. పూర్వకాలంలో బతుకమ్మ పేర్చే సమయంలో మాంసం ముద్ద తగలడంతో అపచారం జరిగిందని ఆరో రోజు బతుకమ్మను ఆడరు.

### 7. వేపకాయల బతుకమ్మ

వివిధ పూలతో ఏడో రోజు బతుకమ్మను ఏడంతరాలుగా పేర్చుతారు. వాయినంగా సకినాల పిండిని వేపకాయల్లా చేసి పెడుతారు లేదా పప్పుబెల్లం నైవేద్యంగా పెడుతారు.

### 8. వెన్నెముద్దల బతుకమ్మ


ఎనిమిదో రోజు వివిధ రకాల పూలతో ఎనిమిది అంతరాలుగా బతుకమ్మను పేర్చి ఆడుతారు. ఈ రోజు వాయినంగా నువ్వులు, బెల్లం కలిపి ప్రసాదంగా పెడతారు.


### 9. సద్దుల బతుకమ్మ


పండుగ చివరి రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. ఎన్ని రకాల పూలు దొరికితే అన్ని రకాలతో బతుకమ్మను పెద్దగా పేరుస్తారు. చిన్న బతుకమ్మ పేర్చి గౌరమ్మను పెడతారు. సద్దులు తీసుకెళ్లి చెరువు గట్టు వద్ద బతుకమ్మ ఆడిన అనంతరం వాయినాలు ఇచ్చుకొని సద్దులను కుటుంబీకులతో కలిసి భుజిస్తారు.

గ్రామాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే సదరు గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్ శాఖకు కరెంట్‌ను విక్రయించి సొమ్ము చేసుకునే నిర్వాహకులు గ్రామ పంచాయతీకి మాత్రం పన్ను చెల్లించకుండా దర్జాగా వ్యవహరిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏనిమిది సంవత్సరాలుగా పంచాయతీ పన్ను కట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కరెంట్ బిల్లు కట్టకపోతే విద్యుత్ శాఖ అధికారులు ఇండ్లకు, ప్రయివేట్ కంపనీలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సైతం కరెంట్ సరాఫరా నిలిపి వేస్తుంటారు. సూర్యరశ్మితో సోలార్ ప్లాంట్లు నడిపిస్తూ గ్రామ పంచాయతీలకు పన్ను కట్టక పోయినా ఫర్వాలేదు అనుకున్నారో లేక తమను ఎవరు అడిగేది అనుకున్నారో తెలియదు గానీ గ్రామ పంచాయతీ పన్నుకు ఎగనామం పెడతున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ల నిర్వాకం వెలుగులోకి వచ్చింది.









# పంచాయతీ పన్నుకు ఎగనామం !?


## సోలార్ ప్లాంట్ల నిర్వాకం

- 8 ఏళ్ళుగా పన్నుకు ఎగనామం
- సహకరిస్తున్న అధికారగణం
- నోటీసులు ఇచ్చినా స్పందించని నిర్వాహకులు
- కార్యదర్శులను ప్లాంట్లలోకి రానివ్వని వైనం
- రికార్డుల్లోకి ఎక్కని చెల్లింపులు
- కట్టిన పన్నులు మింగుతున్న ఘనులు

### చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. యాదయ్య, డీపీవో, మెదక్ జిల్లా

టేక్మాల్ మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ల యజమానులు పంచాయతీల కు పన్ను కట్టడం లేదు. ఈ విషయంలో రెండుమార్లు నోటీసులు కూడా జారీ చేశాం. అయినప్పటికీ స్పందన లేదు. చివరిసారిగా నోటీసు అందించి న్యాయప రంగా, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేస్తాం. కొన్ని ప్లాంట్లు కోర్టు పరిధిలో ఉన్నాయని తెలిసింది. లీగల్‌గా ఎలాంటి చర్యలు తీసుకో వాలో ఆలోచిస్తాం.

**(టేక్మాల్ - సిరిన్యూస్ )** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో మూడు సోలార్ ప్లాంట్లున్నాయి. గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు గ్రామంలో ఉండే ఇళ్లు, ఇంటి నిర్మాణాలు, వ్యాపారాల నుంచి పన్నురూపంలో వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఖర్చు పెడతారు. టేక్మాల్ మండలంలో సోలార్ నిర్మాణానికి అసలు పంచాయతీ అనుమతులు ఉన్నాయా..? ఉంటే ఏవిధంగా ఇచ్చారు..? అనుమతులు ఇస్తే అది రికార్డుల్లో ఎందుకు ఉండదు.. ఉంటే ఎందుకు పన్ను కట్టడం లేదు. రికార్డుల్లో ఎందుకు ఉంచలేదు..? దీనివెనుక సూత్రధారులు ఎవరు..? ఇలా ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో పన్నురూపంలో లక్షల్లో పంచాయతీలకు నష్టం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. టేక్మాల్ మండలంలో కొన్నేళ్ల క్రితం నిర్మించిన సోలార్ ప్లాంట్లు గ్రామ పంచాయతీలకు పన్ను ఎగవేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. పచ్చని పంటలు పండే భూములను సైతం కొనుగోలు చేసి మండలంలో పవర్ ప్లాంట్లను పల్వంచ, మల్కాపూర్, దాదాయిపల్లి, సాలోజిపల్లి, కాద్లూర్, టేక్మాల్, హసన్ మహమ్మద్ పల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో పవర్ ప్లాంట్లను 250 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. పల్వంచలో ఉన్న 150 ఎకరాల సోలార్ ప్లాంట్ నుంచి ఏడాదికి రూ.6 వేల నుంచి రూ.8 వేలు మాత్రమే చెల్లిస్తూ మమ అనిపించుకున్నారు. కొరంపల్లిలో రెన్యూ సౌరశక్తి పవర్ ప్లాంట్లో 240 ఎకరాల ప్లాంట్ నుండి పైసా కూడా కట్టలేదని తెలిసింది. మూడు ప్లాంట్ల పేరుతో కొన్న భూములు సుమారు 1500 ఎకరాలు అని తెల్చింది. లెక్క చూపేది కేవలం పైవే. ఈ సోలార్ ప్లాంట్ల వ్యవహారం ఆయా గ్రామ పంచాయతీల్లో రికార్డుల్లో లేదు. ఇందుకుగాను సోలార్ ప్లాంట్ల యాజమాన్యం గ్రామాలకు ట్యాక్స్ రూపంలో ఇచ్చే నిధులు మధ్యవర్తులే మాయం చేస్తున్నారు. ఏ వ్యాపారవేత్త అయినా గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో సోలార్ ప్లాంట్లను ఏర్పాటుచేసి తూతూ మంత్రంగా డబ్బులు చెల్లిస్తూ, అవికూడా రికార్డులలో లేకుండా జేబులు నింపుకుంటున్న పెద్ద మనుషులు చాలా మందే ఉన్నారని తెలుస్తోంది. ఇందుకు అధికారులు సైతం తమ మద్దతును ప్రకటించి అవినీతికి సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు కాదనలేని నిజం. టేక్మాల్, హసన్ మహమ్మద్ పల్లి, ఎల్లంపల్లి, అచ్చన్నపల్లి, మల్కాపూర్, పల్వంచ, కోరంపల్లి, ఎలకుర్తి, సాలోజిపల్లి, కాద్లూర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా ఇప్పటివరకు రికార్డుల్లోనే లేదని, పన్నుకట్టనిది వాస్తవమేనన్నారు. తమ వద్ద గ్రామ పంచాయతీలో ఏ రికార్డులు లేవన్నారు.



//BY R P A D//

GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER MEDAK DISTRICT

To,
The Appellate authority,
O/o Mandal Praja Parishad, Tekmal,
Medak District.

Lr. No. 01/RTI/2025/A6-Pts., Dated:13.02.2025.

Sir/Madam,

Sub: - RTI ACT-2005 – Application of Sri Kanchari Brahmam S/o Mallaiah, R/o Alladurg village and Mandal of Medak District - filed an appeal U/s 19(1) of RTI Act-2005 - Due to Non-receipt of information from the PIO- -Reg.

Ref: - 1. Application of Sri Kanchari Brahmam S/o Mallaiah, R/o Alladurg Village & Mandal of Medak District, Dated: 03.01.2025.
2. This office Lr. No. 01/RTI-2025/A6-Pts., Dated: 09.01.2025.
3. Appeal Petition of Sri Kanchari Brahmam S/o Mallaiah, R/o Alladurg Village and Mandal of Medak District Dated: 11.02.2025.

Attention is invited to the references cited, wherein vide reference 1st and 2nd cited, RTI application which pertains to your office was forwarded U/s 6 (3) of RTI Act 2005 and requested to provide the information directly to the applicant, under intimation to this office.

Vide reference 3rd cited, applicant Sri Kanchari Brahmam S/o Mallaiah, R/o Alladurg village and Mandal has filed an appeal due to non-receipt of information from the Public Information Officer/MPO, O/o Mandal Praja Parishad, Tekmal of Medak District.

In view of the above, after careful consideration of the application, the Appellate Authority U/RTI Act, 2005 is the Mandal Parishad Development Officer, Tekmal of Medak District.

Hence, the Appeal petition is sent herewith a request to take necessary action under RTI Act-2005.

Yours faithfully,

Encl: - (As above)

The District Panchayat Officer,
Medak District.

Copy to Sri Kanchari Brahmam S/o Mallaiah, H. No. 4-8/1, Alladurg village & Mandal, Pin- 502269, Ph: 9618168234 with a request to make further correspondence with the said Appellate Authority for necessary information in the matter (By RPAD).



# వేటు పడింది

## దౌల్తాబాద్ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ తొలగింపు

- సిరి కథనాలకు కదిలిన యంత్రాంగం
- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ కార్యాలయం
- అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి
- పూర్తిస్థాయి నివేదికతోనే చర్యలు

**హత్నూర, సెప్టెంబర్ 20(సిరిన్యూస్):** అవినీతి అక్రమాలకు పాల్పడిన ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌పై జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ బాలమణి పన్నుల చెల్లింపుతో పాటు పలు విషయాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో సిరి దినపత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో డీఎల్‌పీవో అనిత బహిరంగ విచారణ చేపట్టారు. దీంతో ఆపరేటర్ బాలమణి అవినీతి వ్యవహారం బట్టబయలైంది. విచారణ నివేదికను డీఎల్‌పీవో జిల్లా అధికారులకు అందించడం జరిగింది. అయినప్పటికీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బాలమణిపై చర్యలు తీసుకోకుండా జిల్లా పంచాయతీ అధికారులు జాప్యం చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సైతం చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ కొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి రావడంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా జాప్యం చేశారు. ఈ విషయాన్ని సైతం సిరి దినపత్రిక వెలుగులోకి తేవడంతో ఎట్టకేలకు ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ బాలమణిపై చర్యలు తీసుకుంటూ విధుల నుండి తొలగిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులు తెలిపిన నివేదిక వివరాల ప్రకారం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బాలమణి 01.04.2015 నుండి 2019-20, 2024-2025 సంవత్సరానికి గృహ పన్ను రసీదు పుస్తకం నంబర్ 45ను తన వద్ద ఉంచుకున్నారని, 4401 నుండి 4500 వరకు ఉన్న 100 సీరియల్ నంబర్లను మనీ వాల్యూ రిజిస్టర్‌లో నమోదు చేయలేదని తేలింది. అలాగే రూ.1,00,966 మొత్తాన్ని సేకరించి గ్రామ పంచాయతీ ట్రెజరీలో జమ చేయలేదని, రసీదు పుస్తకం నంబర్ 45ను తన వద్ద ఉంచుకున్నారని పేర్కొంటూ ఒక నివేదికను సమర్పించారు. అంతేకాకుండా ఆమె 01.04.2015 నుండి 2019-20, 2024-2025 సంవత్సరానికి సంబంధించిన రసీదు పుస్తకం నంబర్ 45ను ఆగస్టు 22న పంచాయతీ కార్యదర్శికి అందజేసినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధికారి నివేదిక ఆధారంగా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బాలమణి నుండి వివరణ కోరింది. దానికి బదులుగా ఆమె తన వివరణను సమర్పించింది. అయితే డీఎల్‌పీవో నివేదిక, ఉన్నతాధికారుల విచారణలో అవినీతికి పాల్పడినట్లు స్పష్టం కావడంతో బాలమణిని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.










# ఇన్సినిరేషన్ ప్రక్రియ

- **583కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం దహనం**
- **980 గ్రాముల ఎండీఎంఏను ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం**
- **జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం నమోదైన 20 కేసులలో సీజ్ చేయబడిన ప్రభుత్వ నిషేధిత 583-కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. యన్.డి.పి.యస్. యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న ప్రభుత్వ నిషేదిత ఎండు గంజాయి, ఆల్ప్రాజోలం, యం.డి.యం.ఎ ను ఈ రోజు దహనం చేయడం జరిగిందని అన్నారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి లాగుతున్నారని అన్నారు. జిల్లాలో అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టడానికి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టిమ్స్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించి, సరఫరా చేసినా, లేదా సాగు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్యగౌడ్, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఎస్న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, పటాన్ చెర్వు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంబంధిత ఎస్.హెచ్.ఓ. లు ఉన్నారు.

## కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై

# చర్యలు తీసుకోవాలి

- **కాలుష్యం మండలి కార్యాలయం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా**
- **బొంతపల్లి దోమడుగు గడ్డపోతారం రైతులకు న్యాయం చేయాలి సీపీఐ డిమాండ్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** సంగారెడ్డి-కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ రెహమాన్ మాట్లాడుతూ జిల్లాలో పలు రసాయనకార పరిశ్రమలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి మా పరిశ్రమల లో ఎలాంటి కాలుష్యం ఉండదని ఒకవేళ కాలుష్యం ఉన్న మేము దాన్ని నియంత్రించే ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేసి జనాలకు మూగజీవులకు ఇబ్బంది కాకుండా చూసే బాధ్యత తమ పరిశ్రమలది అని అనుమతులు పొంది పరిశ్రమలను నెలకొలుపుతున్నారు. నెల్కొల్పిన అనంతరం జలవ్యర్థలను వాయు కాలుష్యమును వెదజల్లుతూ చుట్టుపక్కన ఉన్న సాగు కు యోగ్యమైన భూమిని బీడు భూములుగా చేస్తూ చెరువు కుంటలను వ్యర్థాలను నింపుతూ విష పూరితమైన చెరువులుగా మార్చుతున్నారు. ఆ నీళ్లను మూగజీవులు తాగి చనిపోతున్నాయి. చుట్టుపక్కల గ్రామాలలో నీళ బోర్లు వేస్తే నీళ్లు తాగే పరిస్థితి ఉండదు ఆ నీళ్లు తాగిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ విషయం అనేక సార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక మార్లు కాలుష్య నియంత్రణ అధికారులకు అధికారులకు విన్నవించినప్పటికిని కాలుష్య నియంత్రణ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు వారిచ్చే మ్యాన్యాలకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దాసోహం అయ్యారు ఇప్పటికైనా ప్రజలను మూగ జీవాలను సాగుకు యోగ్యమైన భూమిని దృష్టిలో పెట్టుకొని కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మి, సిహెచ్ అశోక్,మానెమ్మ, విజయలక్ష్మి, అనుసుజ బిజె ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి ఎల్ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలి

- వానాకాలం ధాన్య కొనుగోలు జిల్లా లక్ష్యం 4.23 లక్షల మెట్రిక్ టన్నులు
- జిల్లావ్యాప్తంగా 503 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ ప్రతినిది, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులు, మిలర్లతో తో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ లో సుమారు 4.23 లక్షల టన్నుల వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలకు రావటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి ధాన్యం జిల్లాలోని 503 ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయబడుతందని అన్నారు.ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేయాలని, ధాన్యం దిగుమతికి అవసరమైన 10శాతం బ్యాంక్ గ్యారంటీని, అగ్రిమెంట్లును వెంటనే సమర్పించాలని సూచించారు. మిల్లుల్లో బ్లెండింగ్,సార్టెక్స్ యంత్రాలను ఏర్పాటు చేయడం, ధాన్యం దిగుమతులు సజావుగా సాగేందుకు తగినంత హమాలీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండ ధాన్యంను వెంటనే దిగుమతి చేసుకోవాలని తెలిపినారు. ఖరిఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సి యం ఆర్ ను యఫ్సిఐ కు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు డెలివరీ చేయాలనీ ఆదేశించారు. ఖరీఫ్ 2025-26 సీజన్ సాఫీగా సాగేందుకు మిల్లర్లు పూర్తి సహకారం అందించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి కి, వ్యవసాయ అధికారులకు, సహాయ వ్యవసాయ అధికారులకు మరియు హార్వేస్టర్ యజమానులకు పలు సూచనలు చేశారు.ఆర్పిఎం 18-20 లోపు ఉండాలని అలాగే బ్లోవేర్ ఎప్పటికీ ఆన్ లో ఉండాలని తెలిపినారు మరి ముఖ్యముగా పంట పక్వానికి రాక మునుపు కోతలు కోయవద్దని తెలిపినారు అలా చేస్తే రవాణా శాఖా అధికారి లైసెన్స్ కాన్సుల్ చేస్తారని ఆదేశించారు మరియు రైతులకు ఇట్టి విషయంలో అవగాహన కలుగ జేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి, నిత్యనందం సివిల్ సప్లై డిఎం జగదీశ్ జిల్లా వ్యవసాయ అధికారి,రవాణా శాఖా అధికారి వెంకట స్వామి రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్టనాయకులు తొడుపునూరి చంద్రపాల్ , మెదక్ బాయిల్ మిల్లర్స్ అధ్యక్షుడు,వీరేశం మిల్లర్లు పాల్గొన్నారు.

మంజీరా బ్యారేజ్ ను

# పర్యాటక పర్యావరణ కేంద్రంగా మారుస్తాం

- మంజీరా బ్యారేజ్ ను సందర్శించిన కలెక్టర్
- మంజీరా వైల్డ్ లైఫ్ శాంక్చ్వరి సందర్శన
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్షన్వరి ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ ఎస్ బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్చ్వరి ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి. శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజిజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్టు గేట్ల ద్వారా నీటిని కిందెల కిందికి విడుదలవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు అనంతరం కలెక్టర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి పరిధి లోని ప్రాంతాలను పరిశీలించి వ్యర్థం జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపానుల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# భూ సేకరణ వేగవంతం చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ , మాధురి లతో కలిసి పాల్గొన్నారు.జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం



అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూసేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.

# పెన్షన్ పెంచే వరకు మహోద్యమం

- ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య
- ఆర్డీఓ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు

మెదక్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :




వికలాంగులతో పాటు చేయుత పెన్షన్స్ పెంచకుండా, మాయమాటలు చెప్పి రాష్ట ముఖ్యమంత్రి లబ్ధిదారులను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని, పెన్షన్ పెంచే వరకు మహోద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హేచ్చరించారు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మెదక్ ఆర్డీఓ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని జరిగిన నిరాహార దీక్షలను అయన ప్రారంభించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతుందని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే 2023 డిసెంబర్ నుండే చేయూత పెన్షన్స్ పెంచుతూమని హామీ ఇచ్చిన ముక్యమంత్రి హామిని అమలు చేయకుండా మాయమాటలు చెప్పి వికలాంగులతో పాటు చేయూత లబ్ధిదారులను మోసం చేస్తున్నారని అన్నారు. 21 నెలలుగా లబ్ధిదారులు ఎదురు చూస్తుంటే పెన్షన్ పెంచలనే ఆలోచన ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.రాష్టం ప్రభుత్వం దగ్గర నిధులు లేవని చెపుతున్న ముఖ్య మంత్రి అందాల పోటీల నిర్వహణకు డబ్బులు ఎక్కడి నుండి వచ్చినా యని ప్రశ్నిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ పెంచడానికి నిధులు లేవని తప్పించుకోవాలని చూడడం సిగ్గు చెటని అన్నారు. ముఖ్యమంత్రి బొమ్మను ప్రచారం చేసుకోవడానికి నిధులుంటాయని, వికలాంగులకు ఇచ్చే పెన్షన్ల కోసం నిధులు లేవా అని ప్రశ్నించారు.పెన్షన్ పెంచే దమ్ము లేనప్పుడు ఎందుకు హామీ ఇచ్చారని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి, మంత్రులు హెలికాప్టర్ లలో తిరగడానికి డబ్బులున్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆసరా పెన్షన్స్ కోసం 14628.91 కోట్లు కేటాయిస్తే 2025 మార్చి నాటికి 10,514.32 మాత్రమే ఖర్చు చేసింది. ఆసరా పెన్షన్స్ కోసం కేటాయించిన 4114.59 కోట్ల నిధులు ఖర్చు చేయలేదు. 2024 అక్టోబర్ నాటికి 11రకాల ఆసరా పెన్షన్ 44,49,767 లక్షల మందికి వస్తే ప్రస్తుతం 42,51,331లక్షల మందికే పెన్షన్స్ వస్తున్నవి.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత 1,98,426 మంది ఆసరా పెన్షన్స్ రద్దు అయ్యాయి. 2024 అక్టోబర్ నాటికి 5,14,422 మంది వికలాంగులకు పెన్షన్స్ వస్తే ప్రస్తుతం 4,90,044 మందికి వస్తున్నవి. 21నెలల కాలంలో 24,378 మంది వికలాంగుల పెన్షన్స్ రద్దు అయ్యాయి.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత కొత్త పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసి 21 నెలల గడుస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు తీవ్ర వైకాల్యం కల్గిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రాష్టంలో 15,000 రూపాయలు ఇస్తుంటే తెలంగాణ రాష్టంలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.రాష్ట ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీ అమలుకోసం 15 నెలల నుండి పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.2025 డిసెంబర్ లోపు పెన్షన్ పెంచాలని, లేకుంటే మంత్రులను, ప్రజా ప్రతినిధులను గ్రామాల్లో తిరగనియ్యమని హేచ్చరించారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె యశోద, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, కవిత, చంద్రం, సహాయ కార్యదర్శులు జి వెంకట్, కిష్టయ్య,చంద్రం, లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ

- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా రఘురామ ఉయ్యాలో బతుకమ్మ పాట
- బతుకమ్మ పాట సీడీ ఆవిష్కరణ
- సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్ ను అభినందించిన జిల్లా కలెక్టర్

**మెదక్, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** తెలంగాణ ఆత్మగౌరవ నికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రూపొందించిన బతుకమ్మ పాట సిడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణలో అందరికి ఇష్టమైన బతుకమ్మ పండుగను వివరిస్తూ పాట రూపంలో బానీలు అల్లిన మదన్ ను అభినందించారు.బతుకమ్మ పాటల్లో తెలంగాణ భాష తియ్యదనం ఉంటుందని ఎంతో అద్భుతంగా ఈ పాటను రచన, గానం,దర్శకత్వం,మదన్ వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ పాట తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని, లిరిక్స్, సింగర్, యాక్టర్స్, మ్యూజిక్, కొరియోగ్రాఫర్, డ్రోన్, అందరూ చాలా బాగా నటించారని కొనియాడారు.



# ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

## జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**మెదక్ సెప్టెంబర్ 20 (సిరిన్యూస్):** పండగలకు ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండి ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దసరా పండుగ సెలవుల దృష్ట్యా స్కూల్స్ కళాశాలలకు సెలవులు రావడంతో చాలావరకు సొంత గ్రామాలకు గాని ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణం చేస్తుంటారని,రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహానాలను నడుపుతూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.జిల్లా ప్రజలకు పోలీసువారి సూచనలు తప్పక పాటించాలని సూచించారు. ఇంట్లో బంగారు నగలు నగదు ఉంటే వాటిని బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవలన్నారు. పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలని అన్నారు. విలువైన వస్తువులు సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు. ద్విచక్ర వాహానాలు కారులను ఇంటి ఆవరణంలోనే పార్కింగ్ చేయాలి,రోడ్ల పైన నిలపరాదు. ఇంటి లోపల ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలని,ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. సీసీ కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచి మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రతిక్షంగా చూసుకునే వీలుంటుందన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలని పోలీసుల,సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు మొబైల్‌లో సేవ్ చేసుకోవాలన్నారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికపై వెంటనే 100 డయల్ చేయాలి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లయితే సమీప పోలీస్ స్టేషన్లో మీ చిరునామా ఫోన్ నెంబర్ లు ఇచ్చి వెళ్లాలని ప్రజలకు సూచించారు.



# ఎస్‌బీఐ బీమా చెక్కు అందజేత




**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకుడు అనిల్ గౌడ్ ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో కుటుంబానికి ఆర్థిక పరంగా కొంత భరోసా కల్పించేందుకు ఎస్‌బిఐ జీవన బీమా సంస్థ ముందుకు వచ్చింది. బీమా క్లెయిమ్ ప్రకారం అనిల్ గౌడ్ కుటుంబానికి రూ. ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లైఫ్ శాఖ అభివృద్ధి అధికారి అక్కపల్లి హేమలత, ఏజెంట్ సాయబుగారి నాగేష్, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వారు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి అధికారి హేమలత మాట్లాడుతూ – "ప్రతి ఒక్కరూ భవిష్యత్ భద్రత కోసం జీవన బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇలాంటి పథకాలు కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలుస్తాయి. ఆకస్మిక మరణం, అనారోగ్యం లేదా ప్రమాదం వంటి సందర్భాల్లో ఈ బీమా ఎంతగానో తోడ్పడుతుంది అని తెలిపారు. అలాగే ఏజెంట్ సాయబుగారి నాగేష్ మాట్లాడుతూ ఈ సహాయం ద్వారా అనిల్ గౌడ్ కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా లభించింది. గ్రామీణ ప్రజలు కూడా బీమా పథకాలపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ భవిష్యత్‌ను సురక్షితం చేసుకోవాలి. బీమా చేయించుకోవడం వల్ల ఎప్పుడైనా జరిగే అనుకోని సంఘటనలలో కుటుంబానికి పెద్ద ఆర్థిక అండగా ఉంటుంది అని పేర్కొన్నారు.

# కాళ్లకల్ ప్రాథమిక పాఠశాలకు ఫర్నీచర్ బహూకరణ




**మనోహరాబాద్, సెప్టెంబర్ 20 (సిరిన్యూస్) :** మండలంలోని కాళ్లకల్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలకు కుత్బుల్లాపూర్ ఐడిబిఐ బ్యాంక్ అధికారులు రూ. 2 లక్షల విలువ గల ఫర్నీచర్ ను శనివారం బహూకరించారు. బ్రాంచ్ మేనేజర్ తేజ్ దీప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలతో పాటు వారి భవిష్యత్తు కోసం తమ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ఈ ఫర్నీచర్ ను అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు మంచినీరు సేవించడానికి వేడి, చల్లటి నీటి మిషన్, 10 వీల్ చైర్లు, ఐదు బీరువాలు, వంట గ్యాసు, 5 ఫ్యాన్లను బ్యాంకు వారు అందజేశారని పాఠశాల హెచ్ఎం శ్రావణి రెడ్డి తెలిపారు. తమ పాఠశాలలో ఉన్న టీచర్ రాణి చొరవతో తమ పాఠశాలకు బ్యాంకు వారు స్పందించిన అందజేశారని ఆమె తెలిపారు. చింతల్ బ్రాంచ్ మేనేజర్ నాగ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్సిపాలిటీ కార్మికులకు బట్టలు పంపిణీ



**నర్సాపూర్ సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అజయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ తన కార్యాలయంలో నర్సాపూర్ మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేయడం జరిగింది......ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ,మాజీ కౌన్సిలర్ గోద రాజేందర్,మాజీ కౌన్సిలర్ యాదగిరి , మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్,జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ మండల అధ్యక్షుడు నీలి నాగేష్ , నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య శివం పేట్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బీ జే వైఎం పట్టణ అధ్యక్షులు ప్రేమ్ యాదవ్ , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కృష్ణ , రాజుగారు, నర్సాపూర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వరుస దొంగతనాల కేసులను ఛేదించిన పోలీసులు




**నర్సాపూర్, సెప్టెంబర్ 20 ( సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణం పరిసర ప్రాంతాలలో గత కొన్ని నెలలుగా దొంగతనాలతో ప్రజలు వ్యాపారస్తులు అదలిపోయారు పోలీసులకు కునుకు లేకుండా చేసిన దొంగలు శనివారం నర్సాపూర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున సమయంలో ముగ్గురు వ్యక్తులు స్కూటీ పై పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ముడావత్ అంజ్య (28) ఎర్రకుంట తాండ,చిల్లకూరి కృష్ణ రెడ్డి (42) నెల్లూరు జిల్లా,ప్రస్తుత హైదరాబాద్ లో నివాసం,నెమలి శ్రీనివాస్ (40)టెక్మాల్ ముగ్గురు ఇంతకు ముందు క పలు దొంగతనాల కేసులలో జైలు శిక్ష అనుభవించి, అక్కడే పరిచయం ఏర్పరచుకొని విడుదల అయినా తరువాత ఒకటిగా కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఇటీవల నర్సాపూర్, సంగారెడ్డి ప్రాంతాలలో పలు షాపులలో చోరీలు చేసినట్లు అంగీకరించారు.నర్సాపూర్ మార్కెట్ రోడ్డులో బంగారు,వెండి ఆభరణాల దుకాణంలో, ప్రింటర్ షాప్, కిరాణా షాప్‌లలో చొరబడి 20 తులాల వెండి బిళ్ళలు,రూ.2,000 నగదు,ఇతర వస్తువులను దొంగలించినట్లు తెలిపారు. అదేవిధంగా సంగారెడ్డిలోని దుస్తుల దుకాణం, రెస్టారెంట్ వంటి చోట్ల కూడా చోరీలు చేసినారు నిందితుల వద్ద నుండి ఒక TVS Jupiter స్కూటీ, సుమారు 20 తులాల వెండి, రూ.2,000 నగదు, ఇనుపరాడ్లు, స్క్రూ డైవర్, శానం వంటి పరికరాలు స్వాధీనం చేసుకున్నామని. అలాగే నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశామని గత వారం రోజుల క్రితం నారాయణపూర్ గ్రామములో వరుసగా ఆరు ఇండ్లలో చోరీ చేసినటువంటి నాయిని జలాల్ పూర్ గ్రామానికి చెందిన నీరుడి కృష్ణ (40) అరెస్ట్ చేసి అతడిని నుండి వస్తువులను పూర్తిగా రికవరీ చేసి జైలుకి తరలించామని తెలిపారు ఈ ఆపరేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సాపూర్, సబ్ ఇన్స్పెక్టర్, క్రైమ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, న్యాయస్థానానికి హాజరు పరుశామని ఎస్ ఐ లింగం తెలిపారు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను, వాహనాలను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

**మనోహరాబాద్, సెప్టెంబర్ 20 (సిరిన్యూస్) :** బతుకమ్మ పండుగ ను పురస్కరించుకొని శనివారం మండలంలోని మనోహరాబాద్, కాలకల్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పలు రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలతో ఆనందోత్సవాలు నిర్వహించుకున్నారు. నేటి నుండి దసరా సెలవులు ఉన్నందున ముందస్తుగానే బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అలాగే కాళ్లకల్ ఉన్నత



పాఠశాలలో బాలికలు కోలాటాలు ఆడుతూ సంబరాలు చేసుకున్నారు.

# పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**వెల్దుర్తి సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ప్రధానోపాధ్యాయులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థినులు ఇంటి నుంచి తెచ్చిన పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలు తెలుగు సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఉపాధ్యాయినీలు అర్చన, అమూల్య, నవనీత, జయసుధ, వాణిశ్రీ, శైలజ, పద్మజ, సునీత, రేణుకదేవి, సంతోష్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి సాంబయ్య మరియు ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, చార్లెస్, వెంకటరెడ్డి, రాము, ధనరాజ్, విజయమోహనరాజ్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ,సంబరాలు




**మెదక్ ప్రతినిధి, సెప్టెంబర 20 (సిరి న్యూస్) :** మెదక్ మండలం లోని మంబోజి పల్లిలో గల గీతా స్కూల్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా గీతా హైస్కూల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ మాదవి, అకాడమిక్ ఇన్చార్జిలు సుగుణాకర్ అనిత స్టీఫెన్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థులతో కలిసి ఆటపాటలతో పాలుపంచుకొని బతకమ్మ పండుగ నేపథ్యాన్ని వివరించారు.ఈ సందర్బంగా మాదవి రామాంజనేయులు మాట్లాడుతూ

తెలంగాణలో బతుకమ్మ పండుగ వెయ్యి ఏండ్ల నాటిదని బతుకమ్మ పండుగ తెలంగాణ యొక్క సంస్కృతి , సాంప్రదాయాలకు ప్రతీక అని,ప్రకృతిని, పుడమి తల్లిని స్థానికంగా దొరికే గుమ్మడి, తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో అలంకరించి గౌరీ దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ జరుపుకునే స్త్రీల పండుగే బతుకమ్మ పండుగ అన్నారు.ఈ పండుగ భాద్రపద మాసంలో పితృ అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు పూలతో అందంగా అలంకరించి బతకమ్మ ను పేర్చి ఆటపాటలతో ఆడుకుంటారన్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ నాడు పూలను నీటిలో నిమజ్జనం చేస్తారని తెలిపారు. బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీక గా నిలిచిందని, స్త్రీల ఐక్యతను సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని పంటలు బాగా పండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ తెలుగు ప్రజలు మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ప్రవాస భారతీయులు అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**ముందస్తు బతుకమ్మ సంబరాలు**

**పెద్దశంకరంపేట :** మండల ల్లోని




ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పెద్ద శంకరంపేట కేంద్రంలోని మంథన్ స్కూల్,డాన్ బాస్కో, శ్రీ సాయి చైతన్య, సంస్కార్. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.. ఈ బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ సాంప్రదాయ పండుగ ఆయన బతుకమ్మ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. అంతా కలిసి రంగురంగు పూలతో బతుకమ్మలను తయారుచేసి. బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు..

# సిబ్బంది కృషి ఎనలేనిది



- పోలీసుల కృషి, పట్టుదలతో ప్రజలకు అందుతున్న సేవలు
- కానిస్టేబుల్ ల ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందించిన డీఎస్పీ
- తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్

**తూప్రాన్ సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో ప్రతి నెలా సర్కిల్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని తూప్రాన్ డీఎస్పీ జవ్వాజి నరేందర్ గౌడ్ అవార్డులతో శనివారం ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో కృషి, నిబద్ధతకు గుర్తింపు లభిస్తూ మరింత ప్రోత్సాహం లభిస్తోంది. ఈ నెలలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన కోర్టు కానిస్టేబుళ్లను డీఎస్పీ తూప్రాన్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. తూప్రాన్ సర్కిల్ పరిధి తూప్రాన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ నాగరాజు, రామాయంపేట సర్కిల్ పరిధి నార్సింగి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ సాయిబాబ, నర్సాపూర్ సర్కిల్ పరిధిలోని నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ హరిబాబు లోక్ అదాలత్‌లో కేసులు వేగవంతంగా పరిష్కరించడానికి, సంబంధిత పత్రాలు సమయానుసారం సమర్పించడంలో, న్యాయ ప్రక్రియను సాఫీగా కొనసాగించడంలో కానిస్టేబుళ్లు చూపిన కృషిని గుర్తించి వారి సేవలను ప్రశంసించి అభినందించారు. ఈ సందర్భంగా తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మన పోలీస్ సిబ్బందిలోని కృషి, శ్రమ, నిబద్ధత వలన ప్రజలకు సమయానుసారం సేవలు అందుతున్నాయి. ఇలాంటి ఉత్తమ ప్రతిభ కలిగిన సిబ్బంది స్ఫూర్తిగా నిలుస్తారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో తూప్రాన్ సీఐ రంగకృష్ణ, రామయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, నార్సింగిఎస్ఐ సృజన, రామాయంపేట ఎస్సై బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

- కాంగ్రెస్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్



**చేగుంట సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన కొండి లక్ష్మి ఇటీవల చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి , మీ కుటుంబాన్నికి అండగా ఉంటానంటు భరోసా కల్పిస్తూ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానకి 50కేజీ బియ్యం అందచేశారు ఈ కార్యక్రమం ఇమ్రాన్, చందు, కొండి చిన్న స్వామి, కొన్ని మహేష్, సిహెచ్ ప్రశాంత్, కర్రే స్వామి, ఎల్లం, మహేందర్, విష్ణు, రాములు, దుర్గయ్య, నర్సింలు, యాదయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడి మృతి



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన బీపేట రమేష్ తండ్రి సత్తయ్య వయస్సు (32) సంవత్సరాలు గ్రామంలోని రెడ్డి చెరువులో స్నానానికి వెళ్లగా ప్రమాద వశాత్తు అందులో పడి చనిపోయాడు మృతుడికి భార్య లక్ష్మి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నారాయణ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

## హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం



**కౌడిపల్లి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందన లంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. మెదక్ ఏల్ ఐ సీ సత్యనారాయణ, గంగపురం ఎల్ ఐ సి సత్యనారాయణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ధమారంచ గ్రామానికి చెందిన ఎలదుర్తి ఎల్లా గౌడ్ రోజా దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు



- ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే
- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్20 (సిరి న్యూస్) :** చిన్న శంకరంపేట మండలం ధరిపల్లి గ్రామంలో బతుకమ్మ వేయడానికి వెళ్లే మార్గానికి విద్యుత్ దీపాల సమస్య ఉండటం వల్ల వెళ్లే మహిళలు ఇబ్బంది పడుతుండటంతో ధరిపల్లి కాంగ్రెస్ సభ్యులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పాటు 1.5 కి.మీ. విద్యుత్ పోల్స్,దానికి కావాల్సిన విద్యుత్ వైర్, ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా శనివారం రోజున ట్రాన్స్ఫర్మర్, విద్యుత్ పోల్స్ ని బిగించడానికి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా సాగుతున్న రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవానికి పెద్ద పీట వేస్తామని, భవిష్యత్తో బతుకమ్మ ఘాట్, రజకుల దోబి ఘాట్ లు కూడా నిర్మిస్తామని, చెరువు రోడ్డుపై సుందరీకరణ, బతుకమ్మ మార్గంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేస్తామని అలాగే పెదమ్మ,గట్టమ్మ, ఎల్లమ్మ దేవాలయాలను అనుసంధానం చేస్తూ మరో ఎలక్ట్రికల్ లైన్ మజూరు చేయించుటకు కృషి చేస్తామని తెలిపారు మా గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దిరాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, పెంటారెడ్డి మెంతెంగారి రాయ్య,కొమురయ్య,కుమ్మరి ప్రవీణ్, మహేష్ చింతకుంట ప్రవీణ్,ఎరుకల రాజు పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్ లైన్మెన్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ముందస్తుగా బతకమ్మ వేడుకలు



**శివంపేట్, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** శివంపేట్ మండలం లో ని వివిధ పాఠశాలలో, శంకర్ తండా ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ సెంటర్ లలో ముందస్తుగా బతకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాల,ఉసిరికాపల్లి తండా అంగన్వాడీ టీచర్ విజయ మాట్లాడుతూ.. సాంప్రదాయంలో ఎంతో ప్రత్యేకమైనవి. బతుకమ్మ పండుగ సమయంలో మహిళలు గుంపుగా చేరి గుండెల నిండా ఆనందంతో పూల బతుకమ్మ చుట్టూ తిరుగుతూ వీటిని పాడుతారు. ఇవి ప్రధానంగా జనపద గీతాలు తల్లిదండ్రుల బంధం, సహోదర ప్రేమ, గ్రామ జీవన శైలి, పల్లె సంస్కృతి, పూల అందం, దేవతా స్తుతి వంటి అంశాలను ప్రతిబింబిస్తాయి. అని కొనియాడారు ఈ కార్యక్రమం లో , ఏ ఎన్ ఎం స్వప్న, ఆశ వర్కర్ గోపమ్మ , రేణుక అంగన్వాడీ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** రాబోయే దుర్గామాత, బతుకమ్మ, దసరా పండగలను పురస్కరించుకుని ముందస్తుగా రద్దీగా ఉండే ప్రదేశాలలో అనగా మిర్జాపల్లి రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ మరియు దుర్గామాత మండపాలను, రెస్టారెంట్ లలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ పోలీస్ లు తనిఖీలు నిర్వహించారు. ఎవరికైనా అనుమానాస్పద వస్తువులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పార్టీలో చేరింది గోరంత ప్రచారం కొండంత

- తప్పుడు ప్రచారం చేయడం బీఆర్ఎస్ నైజం
- దేవులపల్లి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
- కాంగ్రెస్ తోనే సుపరిపాలన సాధ్యం
- బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధం రావాలి



కౌడిపల్లి బీఆర్ఎస్ పార్టీలో చేరింది నలుగురు సామాన్య కార్యకర్తలు అయితే పార్టీలో 60 మంది చేరారని చెప్పుకోవడం బీ ఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో విలేకరుల సమావేశంలో నాయకులు మాటూరి శాఖయ్య, దేవులపల్లి రాములు మాట్లాడుతూ... మండల పరిధి దేవులపల్లి గ్రామ నుంచి శుక్రవారం బీ ఆర్ఎస్ పార్టీలో నలుగురు సామాన్య కార్యకర్తలు చేరితే దాన్ని బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు భూతద్దంలో చూపెట్టి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.చేరింది నలుగురు అయితే 60 మందిని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.సునీత రెడ్డి కౌడిపల్లి మండలంలో కావాలని తరచూ ధర్నాలు చేపట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఎవరి హయాంలో పవర్ బూస్టర్ ఇక్కడి నుండి తరలి వెళ్ళిందో ఎవరి పట్టుదలతో తిరిగి కౌడిపల్లికి చేరిందో గుర్తు ఎరగాలని అన్నారు సునీత రెడ్డి ధర్నా చేస్తే కేవలం రెండు రోజుల్లో హర్యానా రాష్ట్రం నుండి కౌడిపల్లి కి చేరుకుంటుందని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం నచ్చకనే ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తూ బృహత్తర సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడపాక లచ్చయ్య, మాజీ అధ్యక్షుడు సత్య గౌడ్, పోచయ్య, సత్యనారాయణ, కిష్టయ్య, నర్సింలు దేవులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాన్ బాస్కో హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**నర్సాపూర్, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** బతుకమ్మ సంబరాలలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో శనివారం డాన్ బాస్కో హైస్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయురాలు బతుకమ్మ పేర్చి ఆటపాటలతో బతుకమ్మ పండుగ జరుపుకున్నారు విద్యార్థులు మంచి వస్త్ర అలంకారంతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో బతుకమ్మ ఆడుతూ పాటలు పాడుతూ సంతోషంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో హై స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మ పండగ చాలా విశిష్టమైనది పెద్ద పండగ అని అన్నారు పిల్లలు పెద్దలు ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం అని అన్నారు.

# మెడిసిన్ లో మెదక్ విద్య కుసుమం

- గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫ్రీసీట్ సాధించిన పూజ



**మెదక్ సెప్టెంబర్ 20 (సిరిన్యూస్) :** పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొని నాన్న కిచ్చాన మాట ప్రకారం అహర్నిశలు కష్టపడి అనుకున్న లక్ష్యం నెరవేర్చిన వట్టం పూజా కు అభినందనలు వెలువేత్తాయి.మెదక్ పట్టణానికి చెందిన వట్టం సంగమేశ్వర్ మెడికల్ వృత్తిలో ఉన్నప్పటికీ తన కూతురు ను డాక్టర్ గా చూడాలనే తన ఆశయాన్ని కూతురు నెరవేర్చింది.వట్టం పూజ మెడిసిన్ లో ర్యాంక్ సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించడం పట్ల పూజకు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

# పలు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు



**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మహిళల ప్రధాన పండుగ అయిన మన రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలను మండలంలోని మోడల్ స్కూల్, సూరారం జడ్పీ పాఠశాల, మల్లుపల్లి, చందాపూర్, అగ్రహారం, గజగట్లపల్లి, చందంపేట తదితర పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ ఉత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. సంబరాల్లో భాగంగా తంగేడు పూలు,బంతిపూలు,గునుగు పూలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటలు,పాటలు పాడుకుంటూ పిల్లలలో బతుకమ్మ, దసరా పండుగల ప్రాధాన్యతలను గురించి పిల్లలకు వివరించారు.

# తగ్గిన జీఎస్టీతో పేద మధ్యతరగతి ప్రజలకు మేలు




- వల్దాస్ మల్లేష్ గౌడ్
- జీఎస్టీ తగ్గడంతో ప్రజలలో ఆనందం

**నర్సాపూర్, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం GST ధరలు తగ్గించడంతో పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని GST ధరల పై నెక్స్ జెన్ జివస్టి ప్రచార అభియాన్ కార్యక్రమం సందర్భంగా శనివారం నర్సాపూర్ పట్టణంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారధ్యంలో భారత ప్రభుత్వం GST ధరలు తగ్గించడం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారత దేశంలో నివసించే మధ్యతరగతి ప్రజలకు అదేవిధంగా రైతులకు పేదవారికి మేలు జరగాలని ఉద్దేశంతో 28% శాతం ఉన్న జీఎస్టీని 18% శాతానికి 18% శాతం ఉన్న జీఎస్టీని 5% శాతానికి, 12% శాతం ఉన్న జీఎస్టీని 0% శాతం చేస్తూ భారతదేశంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి, కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు, ద్విచక్ర వాహనాలు కారులు తక్కువ ధరలకు లభించడం మధ్యతరగతి కళ సాకారం కోసం భారత ప్రభుత్వం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ నేతృత్వంలో ఈ GST ధరల తగ్గింపు ఈనెల 22 నుండి అమలులోకి వస్తుందని కావున మెదక్ జిల్లాలోని వివిధ వ్యాపార వేత్తలు ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని ఏవైనా ఖరీదైన వస్తువులు తీసుకుంటే ఈనెల 22 తారీకు తర్వాత తీసుకోవాలని పేద ప్రజలకు సహకారం ఉండేలా చూడాలని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు, మెదక్ జిల్లాలోని బిజెపి నాయకులకు మండల, గ్రామస్థాయిలో ప్రజలకు రైతులకు ఈ విషయాలను అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా కార్యదర్శిలు బిక్షపతి, బాలరాజు, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, మండల అధ్యక్షుడు నీలి నగేష్ పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సంఘసాని రాజు, రామ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణ, నర్సారెడ్డి, రాణి, పాండు, బీజేవైఎం నాయకులు మహేందర్ గౌడ్, శ్యామ్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు

- పోలీస్ సిబ్బందికి ప్రతి శనివారం పరేడ్
- జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్





**మెదక్ సెప్టెంబర్ 20 (సిరిన్యూస్) :** నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఆదేశించారు. మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లా పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.శనివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన పరేడ్‌కు హాజరైన పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ,శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రెస్ కోడ్,మరియు విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.పరేడ్‌లో సిబ్బంది యొక్కఫిట్‌నెస్, క్రమశిక్షణ,టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ఎస్పీ డివి. శ్రీనివాస రావు మార్గదర్శకత్వంలో ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయంతో వ్యవహరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు.పరేడ్ అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా ఆయన పరిశీలించారు.జిల్లా పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ప్రజా భద్రత కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

- తూప్రాన్ ఎంఈఓ పర్వతి సత్యనారాయణ



**తూప్రాన్, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను శనివారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ఎల్లయ్య, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పార్వతి సత్యనారాయణ పాల్గొని ఉపాధ్యాయులను సన్మాన పత్రం, మెమెంటో, శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చూపుతున్న కృషి ప్రశంసనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి సన్మాన పత్రాలను అందజేశారు. మండలంలో సన్మాన గ్రహీతల వివరాలు ఇలా ఉన్నాయి. 1 .టి. ఫ్లోరెన్స్ ప్రధానోపాధ్యాయుడు (పి.జి.హెచ్.ఎం) జెడ్‌పిహెచ్‌ఎస్ (గర్ల్స్) తూప్రాన్, 2.బి. ఉమాదేవి జూనియర్ లెక్చరర్ (ఇంగ్లీష్) టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్/జేసీ (గర్ల్స్) తూప్రాన్, 3. జి. సిద్ధి రాములు స్కూల్ అసిస్టెంట్ (సామాజికం) జెడ్‌పిహెచ్‌ఎస్ వెంకటాయిపల్లి, 4 .పి. చంద్రయ్య స్కూల్ అసిస్టెంట్ (భౌతిక శాస్త్రం) జెడ్‌పిహెచ్‌ఎస్ ఇస్లాంపూర్, 5 .ఎస్. లక్ష్మి స్కూల్ అసిస్టెంట్ (సామాజికం) జెడ్‌పిహెచ్‌ఎస్ (గర్ల్స్) తూప్రాన్, 6.పి. పరమేశ్వర చారి స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) జెడ్‌పిహెచ్‌ఎస్ బ్రాహ్మణపల్లి, 7 .టి. మమతస్కూల్ అసిస్టెంట్ (భౌతిక శాస్త్రం) జెడ్‌పిహెచ్‌ఎస్ అల్లాపూర్, 8. ఎ ం. యాదగిరి స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం) జెడ్‌పిహెచ్‌ఎస్ ఘనపూర్, 9.జి. కృష్ణ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) జెడ్‌పిహెచ్‌ఎస్ మల్కాపూర్, 10. పి. వెంకట నటరాజు స్కూల్ అసిస్టెంట్ (భౌతిక శాస్త్రం) జెడ్‌పిహెచ్‌ఎస్ (బాయ్స్) తూప్రాన్, 11 .జి. హన్మంత్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం) ఎం.పి.యుపిఎస్ గుండ్రెడ్డిపల్లి, 12.పి. రామ చంద్రం పీజీటీ (భౌతిక శాస్త్రం) ఎంజేపీటిబిసిడబ్ల్యూఆర్ స్కూల్ & కాలేజ్ (గర్ల్స్) యెల్దుర్తి, 13.తహెరా బేగం పీజీటీ (సామాజికం) టీజీఆర్ఎస్ & జేసీ (బాయ్స్) తూప్రాన్, 14.ఎస్. జ్యోతి స్కూల్ అసిస్టెంట్ (హిందీ) జెడ్‌పిహెచ్‌ఎస్ (బాయ్స్) తూప్రాన్, 15.ఎ. స్వేథ కుమారి స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ డైరెక్టర్) ఎంజేపీటిబిసిడబ్ల్యూఆర్ స్కూల్ & కాలేజ్ (గర్ల్స్) నర్సాపూర్, 16.పి. శివరంజిని పీజీటీ (తెలుగు). 17 .ఎ. సుజాత ప్రధానోపాధ్యాయురాలు (పి.ఎస్.హెచ్ ఎం) జెడ్‌పిహెచ్‌ఎస్ ఘనపూర్, ఎం.పి.పి.ఎస్ ఘనపూర్, 18.కె. మంగమ్మ ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ తుర్కక్యారి, 19. మెహ్రాజుద్దీన్ ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ వెంకటాయిపల్లి, 20.కె. సురేందర్ రావు ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ మల్కాపూర్, 21.టి. ప్రవీణ్ ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ ఇస్లాంపూర్, 22.వి. పద్మ ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ వెంకటాయిపల్లి, 23.కె. విజయ ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ తాతాపాపనపల్లి, 24 .టి. సునీత ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ పొతరాజుపల్లి, 25 .ఎ. శ్రీధర్ ఎస్‌జిటి (ఆర్‌పి) ఎం.పి.పి.ఎస్ తాతాపాపనపల్లి, 26 .కె. జ్యోతి ఎస్‌జిటి ఎ ం. పి. పి. ఎ స్ ఇస్లాంపూర్, 27. పి. భాను చంద్ర్ ఎస్‌జిటి ఎం.పి.యుపిఎస్ యావపూర్, 28 .కె. సుజాత ఎస్‌జిటి ఎ ం. పి. యుపిఎ స్ యావపూర్, 29 .ఎస్. భవాని ఎస్‌జిటి ఎం.పి.యుపిఎస్ నర్సంపల్లి, 30.పి. అనిత ఎస్‌జిటి ఎం.పి.పి.ఎస్ పలుగడ్డ తండా, 31.బి. నరేందర్ ఎస్‌జిటి (ఆర్‌పి) ఎం.పి.పి.ఎస్ జండపల్లి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. దీనితో సన్మాన గ్రహీతలపై మరింత బాధ్యత పెరిగి విద్యార్థులకు మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెడ్మాస్టర్ వెంకట మధుసూదన్ రావు, చంద్రారెడ్డి, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి ప్రతి రూపమే బతుకమ్మ

- ప్రధానోపాధ్యాయులు శ్రీకిషన్




**చేగుంట సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** తెలంగాణ సంస్కృతిలో పూలను గౌరవించడం అంటే బతుకమ్మను ఆరాధించడంలోనే మహిళా శక్తిని గౌరవించడం ఉందని చందాయి పెట్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్ అన్నారు. శనివారం నాడు స్కూల్ ఆవరణంలో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఒక తరం నుంచి మరొక తరానికి అందించాల్సిన బాధ్యత విద్యార్థుల మీద ఉందని చెప్పారు. బతుకమ్మ తెలంగాణలోని కాకతీయ ఓరుగల్లులోనే ప్రాణం పోసుకుందని చెప్పారు. తెలంగాణ సమాజంలో సాంస్కృతిక పునర్ జీవనాన్ని తీసుకురావడానికి సంస్కృతి కీలక భూమి పోషించిందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆటపాటలతో లేబద్ధంగా చేసిన నృత్యాలు,పాడిన పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు, సైతం విద్యార్థులు మహిళా అధ్యాపకులు కలిసి ఆటపాటల్లో ఆనందాన్నిభూతిని సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విట్టల్ రెడ్డి, నర్సింలు, సలీం, బంగారయ్య, శ్రీనివాస్, యాదగిరి,సిద్దిరాములు టీచర్స్ , వీణ, సౌజన్య, స్వప్న, అనిత,పిఈటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చిన రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ ను వెనక్కి తీసుకోవాలి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** రీజనల్ రింగ్ రోడ్ (త్రిబుల్ ఆర్) కోసం మార్చిన అలైన్మెంట్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాని, రియల్ ఎస్టేట్ వెంచర్లు బడా బాబుల ప్రయోజనాల కోసం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడం దారుణమని, రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తే రైతులకు అండగా సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు డిమాండ్ చేశారు. ఈరోజు కొండాపూర్ మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో మరేపల్లి, రాంపూర్ తండా, గోటిల గుంట, మాచపల్లి, గంగారం శివన్న గూడెం అలియాబాద్ తొగరపల్లి గిర్మాపూర్ 9 గ్రామాల్లో రీజనల్ రింగ్ రోడ్ కోసం రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం, రియల్ ఎస్టేట్ వెంచర్ల యజమానుల ప్రయోజనాల కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని అన్నారు.. కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే పాత అలైన్ మెంట్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె రాజయ్య మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు అభివృద్ధి పేరుతో రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేయడం దుర్మార్గమని అన్నారు రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని లేనిపక్షంలో రైతులను ఏకం చేసి పోరాడుతామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కొండాపూర్ మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రవీణ్ నాయకులు నర్సింలు అర్జున్ ఆనందం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల, హాస్టల్ ను సందర్శించిన జగ్గారెడ్డి దంపతులు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** సంగారెడ్డిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీకి సంబంధించి 1000 మంది విద్యార్థినులకు సరిపడా హాస్టల్, కళాశాల భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ఒక్కో హాస్టల్ గదిలో 12మంది అమ్మాయిలు ఉండేలా విశాలంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. ఒకేసారి 1000 మంది కూర్చొని భోజనం చేసేలా డైనింగ్ హాల్ డిజైన్ ఉండాలి. క్లాస్ రూమ్స్, స్టాఫ్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఆడిటోరియం కోసం ప్రతిపాదనలు రెడీ చేయాలి. అక్టోబరు 10వరకు ఎస్టిమేషన్లు, డిజైన్లు సిద్ధం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, వివేక్ ల దృష్టికి జగ్గారెడ్డి తీసుకెళ్తానన్నారు. నిర్మల ఇక్కడే చదివారు.. నేను కూడా స్టూడెంట్ లీడర్ గా ఆ రోజుల్లో ఈ కాలేజీకి వచ్చేవాడిని, అనాడు ర్యాగింగ్ నిర్మూలన కోసం నాగలక్ష్మి అనే అమ్మాయి పోరాటం చేసి ఆత్మహత్య చేసుకోవడం వల్లనే ప్రత్యేకంగా మహిళలకు డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యాయి అని జగ్గారెడ్డి అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.



# తార కళాశాలలో బతుకమ్మ సంబరాలు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, వృక్షశాస్త్ర విభాగము, ఇతర విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు నూతన వస్త్రాలను ధరించి వివిధ రకాల పూలతో బతకమును పేర్చి బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. తెలంగాణ రాష్ట్రములోని మహిళలు ప్రత్యేకంగా నిర్వహించుకునే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఏర్పడిన తర్వాత బలితమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపినారు. బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ అని ,ఈ పండుగ తెలంగాణ సాంస్కృతికకు ప్రతీక అని, తొమ్మిది రోజులపాటు జరిగే ఈ పండుగను మహిళలు, రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతల తో ఈ పండుకొని జరుపుకుంటారని తెలిపినారు .తారా కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులుగా ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడటం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపక బృందము, ఎన్ఎస్ఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. తారా కళాశాలలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలకు సంగారెడ్డికి చెందిన సంస్కార భారతి సంస్థ వారు విచ్చేసి వివిధ పూలతో చేసిన బతుకమ్మలకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమంలో పుష్కార భారతి భారతి అధ్యక్షురాలు మధురిక, కార్యదర్శి రాజేశ్వరి, కోశాధికారి పరిశోధన మాతృశక్తి కార్యదర్శి అనిత మొదలగువారు వారు పాల్గొన్నారు.

**గుమ్మడిదల, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** విద్యార్థులకు దసరా సెలవులు సోమవారం నుండి రావడంతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. గుమ్మడిదల పురపాలక సంఘంలోని గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మంబాపూర్, నల్లవల్లి, కానుకుంట, కొత్తపల్లి, అనంతారం పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణంలో ఆటపాటలతో సంబరాలను జరుపుకున్నారు. పాఠశాలలకు సెలవులు రావడంతో విద్యార్థులందరూ పండుగ వాతావరణం లో బతుకమ్మ ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు.



# జడ్పీహెచ్ఎస్ పెద్దచెల్మెడలో పోషకుల సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** ప్రభుత్వ ఆదేశానుసారం జెడ్ పి హెచ్ ఎస్ పెద్దచెల్మెడ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి కుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులు క్రమం తప్పకుండ పాఠశాలకు వచ్చి పిల్లలు ప్రగతిని పరీక్షించాలని అన్నారు. పిల్లలను రెగ్యులర్ గా బడికి పంపాలన్నారు. అదేవిదంగా ఇంటి దగ్గర కూడా పిల్లలు కనీసం రెండు గంటలు చదివి రాసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమం కు అతిధిగా వచ్చిన డి ఈ కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు 80శాతం విద్యా బుద్దులు నేర్పుతారని ఉపాధ్యాయులు 20శాతం విద్య ను అందిస్తారన్నారు. ఉపాధ్యాయులు నేర్పిన అంశాలను భవిష్యత్తులో ఆచరించి గొప్పవారు కావాలన్నారు. ఏ ఏ పి సి చైర్మన్ మమత మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ ఎం పి టి సి రాజు పంతులు, పంచాయతీ సెక్రటరీ నాగరాజు ఏ ఈ మౌనేష్, అంజిరెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, రత్నం, రాములు, బోషయ్య, ఫాతిమా, అనిత పై ఎస్ హెచ్ ఎం అజయ్ అంజయ్య, సునీత ఉపాధ్యాయులు సోమలింగం, దుర్గయ్య, కృష్ణ కుమారి, సూరజ్, అమరమ్మా, రవీందర్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**ఆందోల్, సెప్టెంబర్ 20 (సిరిన్యూస్) :** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అందోల్ లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ రాధా బాయ్ తెలిపినా రు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల చెందిన అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు నూతన వస్త్రాలను ధరించి వివిధ రకాల పూలతో బతకమును పేర్చి బతుకమ్మ సంబరాలను నిర్వహించ డం జరిగిందని తెలిపినారు. తెలంగాణ రాష్ట్రములోని మహిళలు ప్రత్యేకంగా నిర్వహించు కునే పండుగ బతుకమ్మ అని, తెలంగా ణ ఏర్పడిన తర్వాత బలితమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపినారు. బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ అని ,ఈ పండుగ తెలంగాణ సాంస్కృతికకు ప్రతీక అని, తొమ్మిది రోజులపాటు జరిగే ఈ పండుగను మహిళలు, రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ..



ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతల తో ఈ పండుకొని జరుపుకుంటారని తెలిపినారు జిల్లా పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థునిలు అధ్యాపకులుగా ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడటం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధా బాయ్ , రాధికా, మాధవి, సువర్ణ, సుశీల, నస్రిన్ ఫాతిమా, పద్మజ, ఫార్హద్, శ్రీలత, శిల్ప,పాఠశాల మహిళా అధ్యాపక బృందము పాల్గొన్నారు.



# కబడ్డీలో అన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**గుమ్మడిదల సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన అండర్ 14 బాలికల విభాగంలో జరిగిన కబడ్డీ పోటీలలో అన్నారం విద్యార్థులు చక్కటి ప్రతిభను కనపరిచారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో గుమ్మడిదల పురపాలక సంఘంలోని అన్నారం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు అక్షిత, సీమా బేగం, వర్షిత కబడీ యందు ప్రథమ స్థానంలో గెలుపొందారు. మెదక్ డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలిన తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని విద్యార్థులకు ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు వాకిట శ్రీదేవి, సంపత్ కుమార్ అభినందించారు.

# సదుపాయాలు అన్ని అందించేలా చూడాలి

- సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా జడ్జీ తనిఖీ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆధ్వర్యంలో సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా జడ్జి జి.భవాని చంద్ర ముఖ్య అతిథి గా పాల్గొని సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు. సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. జిల్లా జడ్జీ ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా జడ్జి జి.భవాని చంద్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్ , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళీ మాత శరన్నవరాత్రోత్సవాలు

- రోజుకో అలంకరణలో అమ్మవారి దర్శనం

**గుమ్మడిదల సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** భద్రకాళి అమ్మవారి దేవి శరన్నవరాత్రోత్సవాలు ఈనెల 22 నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు. ప్రతి ఏటా విజయ దశమి పండుగను పురస్కరించుకొని గుమ్మడిదల పురపాలక సంఘం వీరన్న గూడెం (బొంతపల్లి) భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలోని అమ్మవారికి రోజుకో అలంకరణ చొప్పున 9 రోజులపాటు భక్తులకు దర్శనము ఇస్తుంది.

**భక్తులకు దర్శనం ఇవ్వనున్న భద్రకాళి మాత**

ఈ నెల 22వ తేదీ నుండి విజయ దశమి పండుగ అయిన రెండవ తేదీ వరకు అమ్మవారు వివిధ రూపాలలో అలంకరణతో భక్తులకు దర్శనమిస్తుంది. 22 నాడు బాల త్రిపుర సుందరి దేవి, 23 నాడు శ్రీ గాయత్రీ దేవి, 24 నాడు శ్రీ అన్నపూర్ణాదేవి 25 నాడు శ్రీ కామేశ్వరి దేవి, 26 నాడు శ్రీ మహాలక్ష్మీదేవి, 27 నాడు శ్రీ లలితా దేవి, 28 నాడు శ్రీ మహా చండీ దేవి, 29 నాడు శ్రీ సరస్వతీ దేవి, 30 నాడు శ్రీ రాజేశ్వరి దేవి, అక్టోబర్ ఒకటవ తేదీ నాడు శ్రీ మహాకాళి దేవి, రెండవ తేదీ విజయ దశమి పండుగ సందర్భంగా శ్రీ విజయ దుర్గా దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో పాటు సాయంత్రం ఐదు గంటలకు శమీ పూజ, పల్లకి సేవా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వహకులు తెలిపారు.

# కాలుష్యం కారణమైన కంపెనీపై చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** గుమ్మడి దల మున్సిపల్ పరిధిలో ఉన్న దోమడుగు గ్రామ శివారులో ఉన్న నల్లకుంట, రాజనాల చెరువులు, పంట పొలాలు కాలుష్యలోకు కారణమైన కంపెనీ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. నేడు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ దోమడుగు గ్రామలో నల్లకుంట, రాజనాల చెరువులు, రైతుల పంట పొలాలు కాలుష్యలో కావటానికి కారణమైన హేటరో కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.బొంతపల్లి, ఖాజీపల్లి, పాశ మైలారం, ఇస్నాపూర్, బోర్పట్ల తో పాటు అనేక చోట్ల వర్షం పడిందంటే చాలు మోటార్లతో కాలుష్యం వ్యర్థ పదార్థాలను బయటకొదులుతున్నారని అన్నారు. నీళ్లు, రంగు మారి దుర్వసన వస్తుంటే అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నిచ్చారు.చర్యలు తీసుకోవాల్సిన పీసీబీ వాళ్లు కాలుష్య కారక కంపెనీకే మద్దతుగా నిలుస్తున్నారు.చెరువులు, కుంటలు, వాగులు కాలుష్యం అయినా పట్టించుకోవటం లేదన్నారు. జిల్లాకు గుండె కాయ లాంటి మంజీర కూడా కలుషితం అవుతున్నది. తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని గ్రామానికి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# కేజీబీవీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**చౌటాకూర్, సెప్టెంబర్ 20 (సిరిన్యూస్) :** కేజీబీవీ పాఠశాల చౌటాకూర్ లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ రాణి తెలిపినారు. కేజీబీవీ పాఠశాల చౌటకూర్ కీ చెందిన అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు నూతన వస్త్రాలను ధరించి వివిధ రకాల పూలతో బతకమును పేర్చి బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. తెలంగాణ రాష్ట్రములోని మహిళలు ప్రత్యేకంగా నిర్వహించుకునే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఏర్పడిన తర్వాత బలితమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపినారు. బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ అని ,ఈ పండుగ తెలంగాణ సాంస్కృతికకు ప్రతీక అని, తొమ్మిది రోజులపాటు జరిగే ఈ పండుగను మహిళలు, రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపుప్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతల తో ఈ పండుకొని జరుపు కుంటారని తెలిపినారు కేజీబీవీ పాఠశాల చౌటాకూర్ విద్యార్థునిలు అధ్యాపకులుగా ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడటం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ రాణి పాఠశాల మహిళా అధ్యాపక బృందము పాల్గొన్నారు.



## రావుస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**సదాశివపేట. సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** సదాశివపేట రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు జరిపారు.విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు, సాంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలు పాడుతూ విద్యార్థినీలు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వీణాధారి , వైస్ ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే పండుగ మరియు ఆచారానికి ప్రతిక అని అన్నారు. ఈ పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతోనే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం కూడా దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యాసంస్థల్లో కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటామని తెలిపారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం



- **ఆలయ అభివృద్ధి పనులపై చర్చించిన మంత్రి**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనులపై ఆరోగ్యశాఖ మంత్రి తో చర్చించారు. శనివారం తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వద్ద ఆలయ అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కావలసిన సహకారాలు అందించాలని మంత్రి కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని మొట్టమొదటి అత్యంత ఎత్తైన 143 ఫీట్ల రాజగోపుర నిర్మాణం గురించి మంత్రితో చర్చించినట్లు తెలిపారు. రాజగోపురం నిర్మాణానికి కావలసిన నిధులను సమకూర్చాలని కోరినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలను అందిస్తానని మంత్రి తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎస్ యూనియన్ అడ్వైజర్ గా నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలం లో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో అధికార యూనియన్ కెపిఎస్ యూనియన్ అడ్వైజర్ గా తూర్పు నిర్మల జగ్గారెడ్డి టీజీఐఐసీ చైర్మన్ ను ఎన్నుకోవడం జరిగింది. శనివారం నాడు యాజమాన్యంతో అడ్వైజర్ ఇంట్రడక్షన్ మీటింగ్ లో పాల్గొనటానికి తూర్పు నిర్మల జగ్గారెడ్డి పరిశ్రమకు రావటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ , యూనియన్ నాయకులు, యాజమాన్యం ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. పరిచయ కార్యక్రమం అనంతరం యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్, యూనియన్ సభ్యులు కార్మికుల గురించి పలు సమస్యలను వారితో చర్చించడం జరిగింది. వారు అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించి యాజమాన్యంతో మాట్లాడడానికి సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారాన్ని పూర్తిగా అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ ప్లాంట్ జిఎం శుభసం , పీఎం సుధాకర్, హెచ్ఆర్ రామకృష్ణ మిగతా స్టాఫ్ అలాగే యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. మల్లేశం , వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ, విష్ణు పటేల్, మిగతా యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



**అమీన్ పూర్, సెప్టెంబర్ 20 (సిరీన్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్లు 630, మరియు 993, నెంబర్ గల ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన రెండు అక్రమ నిర్మాణాలను గుర్తించి తహసిల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో కూల్చివేసిన రెవిన్యూ అధికారులు, ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అక్రమాలకు పాల్పడుతూ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురయినట్లు గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, ఇలాంటి దుస్సహాస చర్యలు చేపట్టే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇనిస్పెక్టర్ శ్రీమాన్, గ్రామ పాలన అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న పేకాట



**జహీరాబాద్. సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** సాయంత్రం ఈరోజు నమ్మదగిన సమాచారం మేరకు అర్జున్ నాయక్. తండా శివారులో ఒక చెట్టు కింద పేకాట ఆడుచున్నరన్న సమాచారం మెరకు అక్కడికి వెళ్లి రైడ్ చేయగా 6 మంది జూదరులను, రూపాయలు Rs.8100/-నగదు, 04 మొబైల్స్ ను సీజ్ చేసి సుమోటో కేసు నమోదు చేయటం జరిగింది. నిందితులపై ఎస్సై జహీరాబాద్ రూరల్ కాశీనాథ్ కేసు నమోదు చేయడం జరిగింది..

# డాక్టర్ నరసింహారెడ్డి నియామకం హర్షణీయం



- చౌదూరి కళా పీఠము వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదూరి నరసింహా రావు భవానీ
- సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షణీయ మైనదని చౌదూరి కళాపీఠము వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదూరి నరసింహా రావు భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ లు అభిప్రాయపడ్డారు. వారు శనివారం నాడు రవీంద్ర భారతి ఆవరణలోని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయంలో డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డిని మర్యాదాపూర్వకంగా కలిసి, చౌదూరి నరసింహా రావు రచన స్ఫూర్తి కిరణాలు, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ సంకలనాలు "స్మరించుకుందాం!" "భూమిక" పుస్తకాలు శాలువా కప్పి డాక్టర్ నరసింహారెడ్డిని సన్మానించారు. స్వతహాగా సాహితీ వేత్త, బహు గ్రంథ కర్త, సహృదయులు అయిన డాక్టర్ నరసింహా రెడ్డి హయాంలో భాషా సాంస్కృతిక రంగాలు ఇంకా అభివృద్ధి చెందుతాయని భావిస్తూ, తెలంగాణ లోని కవులు, కళాకారులకు, సాహితీ సంస్థలకు మంచి ప్రోత్సాహం లభించగలదని ఆ సాహితీ సంస్థల అధినేతలు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# చిన్ననీటి వనరుల జలాశయాల గణనపై శిక్షణా



**హత్నూర, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చేపట్టే చిన్న నీటి వనరుల గణనలో భాగంగా 7వ చిన్న నీటి వనరుల గణన , 2వ జలాశయాల గణనకు సంబంధించి శిక్షణా కార్యక్రమం శనివారం హత్నూర మండలంలో నిర్వహించారు. తహసీల్దారు ఫర్హీన్ షేక్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఆరు సార్లు గణన చేపట్టామని, ప్రస్తుతం జరుగుతున్న 2023-24 ఏడాది గణనలో ప్రతి చెరువు, కుంట, జలాశయం వివరాలు జియోట్యాగింగ్‌తో సహా సేకరించబడతాయని తెలిపారు. ఈ గణనను 15 జిల్లాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీ ఎస్ ఓ చంద్రకళ, నీటిపారుదల శాఖ అధికారులు కొరివి హరి బాబు, రివెన్యూ ఇన్స్పెక్టర్లు, 13మంది బి పి ఓ లు, మొత్తం 33 రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన సిబ్బంది హాజరయ్యారు.

# దివ్యాంగుల పింఛన్ల పెంపుపై ఉద్యమం

- సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్
- గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం




**హత్నూర, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** దివ్యాంగుల చేయూత పింఛన్ల పెంపు కోసం మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో హత్నూర, కొన్యాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ ముట్టడికి నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి అధ్యక్షత వహించారు.శనివారం ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ, "దివ్యాంగులకు చేయూత పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి. దివ్యాంగుల బాధలను పట్టించుకోని సీఎం, ఇతరుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు అని ప్రశ్నించారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి వికలాంగులకు న్యాయం చేయాలని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ ఉద్యమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పణ ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. అందులో వికలాంగులకు నెలకు ₹6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీతా కార్మికులకు ₹4,000, కండరాల క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ₹15,000 పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ పోరాటాలకు సిద్ధం "వెంటనే పింఛన్ల పెంపు అమలు చేయకపోతే, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీతా కార్మికులు భవిష్యత్‌లో పెద్ద స్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉండాలి" అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంధగళ్ళ ప్రసాద్ మాదిగ (ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి), నల్లోల్ల ప్రవీణ్ కుమార్ ఏరుపుల అశోక్,జంగిలి అంజయ్య, ప్రేమ్ కుమార్,శాంతికుమార్ పాటు దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ముందస్తు
# బతుకమ్మ వేడుకలు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నాడు ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గణపతి గూడెం, పటాన్ చెరు టౌన్, రామేశ్వరం బండ వీకర్స్ కాలనీ లలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి మెలసి బతుకమ్మ వేడుకలలో చిందులేశారు.

